Elevate Textiles™

# ప్రపంచవ్యాప్త ప్రవర్తనా నియమావళి

# విషయసూచిక


**పరిచయం** 3
- ఉల్లంఘనకు జరిమానాలు
- ప్రపంచవ్యాప్త ప్రవర్తనా నియమావళిని తప్పకుండా ఎవరు అనుసరించాలి
- సమగ్రత సమస్యలను పరిష్కరించడం
- దర్యాప్తు మరియు క్రమశిక్షణా ప్రక్రియ 4
- శిక్షణ మరియు బోధన
- పోస్టింగ్ అవసరాలు

**Elevate Textiles వ్యాపారములో సమగ్రత** 5
- పరస్పర విరుద్ధ ఆసక్తి
- వ్యక్తిగత వ్యాపార సంబంధాలు
  - బంధువులతో వ్యాపారం చేయడం
  - గ్రాట్యుటీలు, బహుమతులు మరియు వేడుకలు
  - పోటీదారుల సమాచారాలను సేకరించడం
- అంతర్జాతీయ వాణిజ్య చట్టాలు
  - విదేశీ అవినీతి చర్యల చట్టం 6
  - విశ్వాసఘాతక మరియు న్యాయమైన పోటీ
  - వాణిజ్య ఆంక్షలు 7
  - బహిష్కరణ-వ్యతిరేకత
  - భద్రత
- రాజకీయ కార్యకలాపం మరియు విరాళాలు
- చట్టముతో అనుసరణ
- నాణ్యత మరియు పరీక్షించడం 8

**Elevate Textiles పనిస్థలములో సమగ్రత** 8
- జనాలను న్యాయంగా నడపడం
  - సమాన అవకాశమిచ్చే సంస్థ
  - విచక్షణ-లేమి / వేధింపు-లేమి
  - మాదకద్రవ్య-రహిత పనిస్థలం 9
  - మానవ హక్కులు మరియు కార్మికుల పద్ధతులు
  - బాల కార్మికులు మరియు వెట్టి చాకిరి
  - పని వేళలు
  - వేతనాలు 10
  - పనిస్థలంలో బెదిరింపులు మరియు హింస
  - సామూహిక బేరసారాలు
- మోసపూరిత ప్రవర్తన
- పర్యావరణ ఆరోగ్యం మరియు భద్రతా సిద్ధాంతాలు
  - ఆరోగ్యం మరియు భద్రత
  - పర్యావరణ సిద్ధాంతాలు
  - గ్లోబల్ సస్టైనబిలిటి కొరకు మా కొనసాగించే నిబద్ధత 11
  - Elevate Textiles పరిమితం చేయబడిన పదార్థాల జాబితా విధానం

**Elevate Textiles సమాచారం మరియు ఆస్థి యొక్క సమగ్రత** 11
- గోప్య సమాచారం
- ఆర్థిక నివేదికలు మరియు రికార్డ్ కీపింగ్ 12
- కంపెనీ వనరులు మరియు మేధోపరమైన సంపద
- ప్రభుత్వంతో సంప్రదింపుల 13
- ప్రజలతో సంప్రదింపులు

**శాశ్వత నిబద్ధత** 13

**సహచారి ధృవీకరణ** 14

# పరిచయం

## ప్రపంచవ్యాప్త ప్రవర్తనా నియమావళికి పరిచయం

*సముచితమైన వ్యాపార నైతికవిలువలు మరియు ప్రవర్తన ఒక తేడాని సృష్టిస్తుంది.*

Elevate Textiles యొక్క విజయానికి కీలకమైన పరిస్థితులను ప్రతిరోజూ మీరు ఎదుర్కొంటారు మరియు నిర్ణయాలు తీసుకుంటారు. అయితే, అనైతికమైన, అవినీతిపరమైన లేదా వృత్తివిరుద్ధక ప్రవర్తనను న్యాయపరిచే విధంగా ఒక వ్యాపార అవసరం ఎప్పటికీ ఉండదు. మనం ఎలా వ్యాపారం చేస్తున్నాము మరియు ఇతరులను ఎలా నడుపుతామనేది మన ప్రపంచవ్యాప్త వ్యాపారము మరియు పరిశ్రమలో మన ప్రతిష్ఠను కాపాడానికి చాలా కీలకమైన అంశాలు.

ప్రవర్తన పరంగా అత్యున్నత ప్రమాణాలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న Elevate Textiles యొక్క అందరు సహచారులు అర్థం చేసుకుని పాటించేలా నిర్ధారించుకోవడం మరియు అన్ని మార్కెట్లలోనూ మన కస్టమర్లకు ఒకే రకమైన నాణ్యత, సేవ మరియు విలువను అందించేలా చూడటమే ప్రపంచవ్యాప్త ప్రవర్తనా నియమావళి యొక్క ప్రధాన ఉద్దేశం. మీ పనిలో మీరు మంచి నిర్ణయాలు తీసుకోవడానికి మీకు సులభంగా అందుబాటులో ఉండే రిఫరెన్సులాగా ఈ ప్రపంచవ్యాప్త ప్రవర్తనా నియమావళి ఉంటుంది. మీకు ఎదురవ్వగల లేదా మీ స్థానానికి అవసరమయ్యే ప్రతి సందర్భానికి పరిష్కారాన్ని ఈ ప్రపంచవ్యాప్త ప్రవర్తనా నియమావళి ఇవ్వదు అయితే, మీ వృత్తిపరమైన మరియు వ్యక్తిగత ప్రవర్తనకు సంబంధించి Elevate Textiles యొక్క కనీస అపేక్షలను మరియు ప్రతి సహచారి పాటించాలని Elevate Textiles ఎదురుచూసే కనీస నియమాలను పద్ధతులను వివరిస్తుంది. మీ చర్యలు ఎప్పటికీ Elevate Textiles యొక్క ప్రతిష్ఠ మరియు సమగ్రతకు హాని కలిగించకుండా మంచి విచక్షణ మరియు లౌక్యం ప్రదర్శించే మీ వ్యక్తిగత బాధ్యతకు బదులుగా ఈ ప్రపంచవ్యాప్త ప్రవర్తనా నియమావళి ఉండదు మరియు ఉండకూడదు. ఈ ప్రపంచవ్యాప్త ప్రవర్తనా నియమావళిని మీ విభాగం, ఉపసంస్థ లేదా వ్యాపార యూనిట్ యొక్క విధానాలు, పద్ధతులు మరియు పని నియమాలతో కలిపి ఉపయోగించాలి. చివరిగా, సరైన చర్య తీసుకోవడం మీ వ్యక్తిగత విచక్షణ మీద, మీ వ్యక్తిగత మరియు మన కంపెనీ సమగ్రత మీద ఆధారపడి ఉంటుంది.

ఈ ప్రపంచవ్యాప్త ప్రవర్తనా నియమావళిలో చర్చించబడిన ప్రతి అంశం ప్రతి ఉద్యోగికి వర్తించకపోయినప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు అందరూ ఈ విధానాలను అర్థం చేసుకుని వాటిని అనుసరించే విధంగా ఈ ప్రపంచవ్యాప్త ప్రవర్తనా నియమావళి గురించి అవగాహన కలిగి ఉండాలని Elevate Textiles ఆశిస్తోంది. మన ఆధీనములో ఉన్న ఉపసంస్థలు అన్నీ ఈ ప్రపంచవ్యాప్త ప్రవర్తనా నియమావళిని పాటించేలా Elevate Textiles చూస్తుంది. అదనంగా, మన జాయింట్ వెంచర్ భాగస్వాములు మరియు మన లైసెన్సీలు అందరూ ఈ ప్రపంచవ్యాప్త ప్రవర్తనా నియమావళి యొక్క స్ఫూర్తితో తమ వ్యాపారం నిర్వహించేలా మేము చూస్తున్నాం.

## ప్రపంచవ్యాప్త ప్రవర్తనా నియమావళిని తప్పకుండా ఎవరు అనుసరించాలి

ఈ ప్రపంచవ్యాప్త ప్రవర్తనా నియమావళిలోని సిద్ధాంతాలను మరియు ఆవశ్యకతలను సహచారులు అందరూ తప్పక అనుసరించాలి మరియు Elevate Textiles తరఫున పనిచేస్తున్నప్పుడు, మార్గదర్శకాల కొరకు ఈ నియమావళిని చూడాలి. ఈ ప్రపంచవ్యాప్త ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా ఏ పనిని చేయడానికి కాంట్రాక్టర్, ఏజెంట్, కన్సల్టెంట్, సప్లయర్, లేదా ఇతర మూడవ పక్షాన్ని సహచారులు తెలిసి ఉపయోగించకూడదు. Elevate Textiles తరఫున పనిచేయుటకు కాంట్రాక్టర్లు, ఏజెంట్లు లేదా కన్సల్టెంట్లను నియమించే సహచారులు వారు ప్రపంచవ్యాప్త ప్రవర్తనా నియమావళి గురించి అవగాహన కలిగి ఉన్నారని నిర్ధారించుకోవాలి మరియు వర్తించేచోట, నియమావళిని పాటించడములో సహకారాన్ని తీసుకునేటట్లు నిర్ధారించుకోవాలి.

## సమగ్రత సమస్యలను పరిష్కరించడం

ఒక సమస్యను గమనించినప్పుడు లేదా ప్రశ్న వచ్చినప్పుడు మాట్లాడటానికి మనమందరం బాధ్యత వహిస్తాము. అప్పుడే Elevate Textiles సమస్యను పరిష్కరించగలదు. మీకు ఏ పరిస్థితి గురించైనా ప్రశ్నలు ఉంటే, లేదా మీరు దుష్ప్రవర్తన లేదా ప్రపంచవయాప్త ప్రవర్తనా నియమావళి, మా విధానాలు లేదా చట్టాన్ని ఉల్లంఘించినట్లు గమనించినట్లయితే, దాన్ని నివేదించండి. మీరు ఈ క్రిందివారి నుండి సహాయం పొందవచ్చు:

- మీ మేనేజర్
- మీ HR మేనేజర్
- మీ నివేదించే క్రమంలోని ఇతర మేనేజర్ (లు)
- Elevate Textiles యొక్క కార్పొరేట్ లీగల్ విభాగం
    - compliance@elevatetextiles.com
- Elevate Textiles యొక్క జనరల్ కౌన్సెల్ మరియు చీఫ్ కంప్లైయన్స్ ఆఫీసర్
    - Kristen.hughes@elevatetextiles.com +1-704-951-2655

పైన పేర్కొన్నవారిలో ఎవ్వరికీ ఉల్లంఘనను నివేదించడం మీకు సౌకర్యంగా లేకపోతే, మీరు Elevate Textiles యొక్క సమగ్రత లైన్‌ను కూడా ఉపయోగించవచ్చు, ఇది ఇమెయిల్ లేదా టెలిఫోన్ ద్వారా ఎవరైనా రహస్యంగా మరియు అనామకంగా నివేదిక ఇవ్వడానికి అనుమతిస్తుంది. మీరు సమగ్రత లైన్ లో నివేదిక చేసినప్పుడు, Elevate Textiles కు మిమ్మల్ని గుర్తించే సమాచారం అందించబడదు (మిమ్మల్ని మీరు గుర్తించుకుంటే తప్ప), లేదా అందించాల్సిన అవసరం కూడా లేదు. సమగ్రత లైన్ ద్వారా నివేదికను సమర్పించడానికి, దేశ-నిర్దిష్ట సమగ్రత లైన్ సంఖ్యలను వీక్షించడానికి లేదా ఎలక్ట్రానిక్ సమర్పణ చేయడానికి elevatetextiles.alertline.com ను సందర్శించండి.

మంచి విశ్వాసముతో సమస్యలను లేవనెత్తే వ్యక్తులు లేదా ఒక అనుసరణ దర్యాప్తులో మంచి విశ్వాసముతో సహకరించే వ్యక్తులకు వ్యతిరేకంగా ప్రతీకార చర్యను తీసుకోవడానికి Elevate Textiles సిబ్బంది ప్రయత్నిస్తే అది ఈ ప్రపంచవ్యాప్త ప్రవర్తనా నియమావళి యొక్క ఉల్లంఘన అవుతుందని మీరు తెలుసుకుని ఉండాలి. అదనంగా, ప్రతీకారం అనేదే విడిగా ఈ ప్రపంచవ్యాప్త ప్రవర్తనా నియమావళి యొక్క తీవ్రమైన ఉల్లంఘన అవుతుంది మరియు ఇతర ప్రపంచవ్యాప్త ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన లానే ప్రతీకారాన్ని కూడా అదే పద్ధతిలో నివేదించాలి. "మంచి విశ్వాసం" అంటే, మీరు చెప్పేది సరియైనదిగా ఉండవలసిన అవసరం లేదు కాని మీరు అర్థం చేసుకున్నట్లు నిజమే చెప్పాలి.

## దర్యాప్తు మరియు క్రమశిక్షణా ప్రక్రియ

ప్రపంచవ్యాప్త ప్రవర్తనా నియమావళి, మా విధానాలు లేదా చట్టం యొక్క ఉల్లంఘనలను మేము చాలా కఠినంగా తీసుకుంటాము. ఈ ప్రపంచవ్యాప్త ప్రవర్తనా నియమావళి యొక్క సిద్ధాంతాలను గౌరవించడం మరియు వాటిని అనుసరించడం Elevate Textiles లో మీ ఉద్యోగానికి ఒక షరతుగా ఉంటుంది. ఈ విధానాలను ఉల్లంఘించే డైరెక్టర్, ఆఫీసర్, లేదా ఉద్యోగి ఎవరైనా సరే, క్రమశిక్షణా చర్యలను ఎదుర్కొనాల్సి ఉంటుంది, దానిలో ఉద్యోగమునుండి తొలగించడం కూడా ఉంటుంది.

Elevate Textiles ఏదైనా సంభావ్య దుష్ప్రవర్తన లేదా ఉల్లంఘనలను క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తుంది. ఆ వివరాలను అందించడం గోప్యతా విషయాలను ఉల్లంఘించకపోతే మరియు తదుపరి దర్యాప్తు లేదా పరిష్కారానికి ఆటంకం కలిగించకపోతే, నివేదిక మరియు క్రమశిక్షణా ప్రక్రియ యొక్క ఫలితాలు నివేదికను అందించే వారికి అందించబడతాయి.

## శిక్షణ మరియు బోధన

ప్రపంచవ్యాప్త ప్రవర్తనా నియమావళి, అన్ని అనుసరణ విధానాలు మరియు వర్తించే చట్టాలు, నియమాలు మరియు నిబంధనల ("Elevate Textiles విధానాలు") మీద ఒక క్రమానుసార ప్రపంచవ్యాప్త శిక్షణ మరియు బోధనా కార్యక్రమం రూపొందించబడుతుంది. Elevate Textiles విధానాల యొక్క అవసరాలు, అనుసరణ యొక్క ప్రాముఖ్యత మరియు బాధ్యతలపై Elevate Textiles సిబ్బంది అందరూ అవగాహన కలిగి ఉండేలా చూడటమే ఈ శిక్షణా కార్యక్రమం యొక్క ఉద్దేశాలు. అనుసరణ కమ్యూనికేషన్ మరియు శిక్షణా కార్యక్రమం ప్రతి Elevate Textiles కేంద్రములోనూ అమలుచేయబడుతుంది.

Elevate Textiles కేంద్రాలు ఈ ప్రపంచవ్యాప్త ప్రవర్తనా నియమావళి యొక్క అంశాలు, లక్ష్యాలు మరియు అశయాలను సిబ్బంది అందరికీ తెలియజేస్తుంది మరియు శిక్షణ ఇస్తుంది.

అన్ని Elevate Textiles స్థానాల్లోని ముఖ్య సూపర్‌వైజర్లు, మేనేజ్‌మెంట్ మరియు సేల్స్ అసోసియేట్‌లకు ఈ ప్రపంచవ్యాప్త ప్రవర్తనా నియమావళిని చదవడానికి మరియు Elevate Textiles పాలసీలను సమీక్షించడానికి మరియు చర్చించడానికి అవకాశం ఉంటుంది. అదనంగా, Elevate Textiles ప్రపంచవ్యాప్త ప్రవర్తనా నియమావళి యొక్క పరిధిని మరియు ప్రాప్యతను పర్యవేక్షిస్తుంది, దీనిలో కార్మికులు వారి శిక్షణ హాజరు మరియు అనుసరణని ధృవీకరించే ప్రపంచవ్యాప్త ప్రవర్తనా నియమావళిని పూర్తి చేయడానికి ఒక కార్యక్రమం కూడా ఉంటుంది అయితే, దీనికి పరిమితం కాదు.

## పోస్టింగ్ అవసరాలు

Elevate Textiles పనిస్థలాలలో సిబ్బంది మరియు సందర్శకులు అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఈ ప్రవర్తనా నియమావళిని ప్రదర్శిస్తుంది. అదనంగా, ప్రపంచవ్యాప్త ప్రవర్తనా నియమావళి బహుళభాషలలో Elevate Textiles వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంది. ప్రపంచవ్యాప్త ప్రవర్తనా నియమావళి యొక్క హార్డ్ కాపీలు అభ్యర్థన మేరకు లభ్యమవుతాయి.

# Elevate Textiles వ్యాపారములో సమగ్రత

*మనం ప్రతిదినం వ్యాపారం చేయుటకు సంబంధించిన నియమాలు*

## పరస్పర విరుద్ధ ఆసక్తి

మీ వ్యక్తిగత అసక్తి Elevate Textiles యొక్క ఆసక్తులతో జోక్యం చేసుకుంటే లేదా జోక్యం చేసుకున్నట్లు కనిపిస్తే, పరస్పర విరుద్ధ ఆసక్తి ఉండవచ్చు. మీ వ్యాపార నిర్ణయాలను మీరు Elevate Textiles యొక్క అవసరాల మీద ఆధారపడి తీసుకోవాలే గాని మీ స్వంత ఆసక్తుల మీద ఆధారపడి కాదు. ఉదాహరణకు, క్రింది సందర్భాల్లో పరస్పర విరుద్ధ ఆసక్తి కలగవచ్చు (i) మీ పనిని నిష్పాక్షికంగాను ప్రభావవంతంగాను మీరు చేయడాన్ని కష్టతరం చేసే విధంగా మీరు చర్యలు చేపట్టడం లేదా ఆసక్తులు కలిగి ఉండడం; (ii) Elevate Textilesలో మీ స్థానం ఫలితంగా మీరు లేదా మీ కుటుంబ సభ్యులు ఎవరైనా అనుచితమైన వ్యక్తిగత లబ్ధిని పొందినట్లయితే; లేదా (iii) Elevate Textiles మీకు లేదా మీ కుటుంబ సభ్యులకు రుణాలు ఇచ్చినప్పుడు లేదా రుణాలకు హామీ ఇచ్చినప్పుడు.

Elevate Textiles విధానం ప్రకారం, పరస్పర విరుద్ధ ఆసక్తులను నివారించాలి. పరస్పర విరుద్ధ ఆసక్తులు ఎల్లప్పుడూ స్పష్టంగా ఉండకపోవచ్చు, అందువలన, మీకు ఏదైనా ప్రశ్న ఉంటే, మీరు మీ పై స్థాయి యజమాన్యం సలహా తీసుకోవాలి మరియు ఒక సంభావ్య పరస్పర విరుద్ధ ఆసక్తి గురించి మీకు తెలియవస్తే, మీరు ఆ విషయాన్ని నివేదించాలి.

## వ్యక్తిగత వ్యాపార సంబంధాలు

ముఖ్యంగా, Elevate Textiles కు మరియు ఇతర వ్యాపార సంస్థలకు మధ్య జరిగే లావాదేవీలకు సంబంధించి మీ స్వతంత్ర నిర్ణయంపై ప్రభావం చూపగల ఏదైనా ఇతర వ్యాపార సంస్థలో మీరు ఏ స్థానమును తీసుకోరాదు లేదా దానిపై గణనీయమైన ఆసక్తి కలిగి ఉండకూడదు. మీ వ్యక్తిగత వ్యాపార సంబంధాలు Elevate Textiles కోసం మీరు చేసే నిర్ణయం మీద ప్రభావం చూపకుండా ఉండేలా మీరు చూడాలి. ఇతర కారకాలు లేనప్పుడు, బహిరంగంగా వర్తకం చేయబడే వ్యాపార సంస్థ యొక్క సెక్యూరిటీలలో బాకీ ఉన్నవాటిలో ఒక శాతం (1%) కంటే తక్కువ ఉన్న సెక్యూరిటీలకు కలిగి ఉండడం పరస్పర విరుధ అసక్తి అవ్వదు.

## బంధువులతో వ్యాపారం చేయడం

ఒక Elevate Textiles ఉద్యోగి తన వ్యక్తిగత లాభానికి లేదా ఒక బంధువు లాభానికి Elevate Textiles తో వ్యాపారం చేయడానికి జనరల్ కౌన్సెల్ మరియు ప్రధాన అనుసరణ అధికారి లేదా ప్రధాన మానవ వనరుల అధికారి యొక్క ముందస్తు ఆమోదం అవసరం.

## గ్రాట్యుటీలు, బహుమతులు మరియు వేడుకలు

మన ప్రమాణాలకు మించినవి అయిన ఎడల లేదా అవి Elevate Textiles తో వ్యాపారం చేయడానికి కస్టమర్ లేదా సప్లయర్లకు ఒక నిబంధన లాగా కనబడగలవి అయిన ఎడల Elevate Textiles ఉద్యోగులు ఎవరు కూడా ఏదైనా చెల్లింపులు, బహుమతులు, వినోదం, లేదా ఇతర సహాయాలు లేదా డబ్బును స్వీకరించకూడదు లేదా స్వీకరించడానికి అంగీకరించకూడదు. వ్యాపార సంబంధాల యొక్క సాధారణ పద్ధతిలో సహేతుకమైన, కాలానుగుణ లేదా యాదృచ్ఛిక అంశాలు అనుమతించబడతాయి. ఈ విషయంలో ఏదైనా ఉద్యోగికి ఏదైనా ప్రశ్న లేదా ఆందోళన ఉంటే, అతను/ఆమె మార్గదర్శకత్వం మరియు దిశనిర్దేశం కోసం జనరల్ కౌన్సెల్ మరియు ప్రధాన అనుసరణ అధికారి లేదా ప్రధాన మానవ వనరుల అధికారిని సంప్రదించాలి.

## పోటీదారుల సమాచారాలను సేకరించడం

సక్రమంగా సేకరించబడిన వ్యాపార సమాచారానికి Elevate Textiles విలువ ఇస్తుంది. మన పోటీదారుల గురించిన సమాచారం ఇతరులకు కూడా సులబంగా అందుబాటులో ఉన్న బహిరంగ మార్గాలనుండి మాత్రమే సేకరించబడాలి. పోటీదారుల సమాచారం సేకరించడానికి Elevate Textiles సిబ్బంది ఎవరూ కూడా గూఢచారితనం లేదా దొంగతనం ఎప్పటికి చేయరాదు.

## మీ బాధ్యతలు

- వ్యక్తిగత, స్వంత లాభానికంటే, చట్టాలు మరియు నైతికవిలువను అనుసరించండి.
- మీ Elevate Textiles కర్తవ్యాలు లేదా బాధ్యతలతో జోక్యం చేసుకోగల మరొక వ్యాపారములో స్థానం కాని ఆర్థిక ఆసక్తిగానీ కలిగి ఉండవద్దు.
- Elevate Textiles మరియు ఒక బంధువు మధ్య వ్యాపారం నిర్వహించవద్దు.
- పరస్పర విరుద్ధ ఆసక్తి విధానాల ఉల్లంఘనలు ఏవైనా ఉంటే, వాటిని నివేదించండి.
- సప్లయర్లతో లేదా కస్టమర్లతో వ్యవహరించేటప్పుడు, తక్కువ విలువగల వాటికంటే ఎక్కువ విలువగల బహుమతులను స్వీకరించవద్దు.
- అనుసరణ మరియు నైతిక విలువకి ఉదాహరణగా వ్యవహరించండి – మరో మాటలో చెప్పాలంటే, సమగ్రతతో నడుచుకోవడం అంటే ఏమిటో మీ ప్రవర్తనతో చూపించండి.

## అంతర్జాతీయ వాణిజ్య చట్టాలు

Elevate Textiles ప్రపంచవ్యాప్తంగా వ్యాపారం చేస్తున్నది. కొన్ని సార్లు, ఒక దేశములో తీసుకున్న చర్యలు మరో దేశం యొక్క చట్టాల క్రింద Elevate Textiles కి చట్టపరమైన సమస్యలు సృష్టించవచ్చు. ఇది ముఖ్యంగా యు.ఎస్. చట్టాల కింద చాలా వాస్తవమైనది. పోటీ-వ్యతిరేక మరియు వర్తక నియంత్రణ చట్టాలు క్లిష్టమైనవి మరియు ఈ మార్గదర్శకములో పూర్తిగా వివరించడం సాధ్యం కాదు. ఈ కారణంగా, Elevate Textiles కొన్ని ప్రపంచవ్యాప్త వర్తక విధానాలు మరియు పద్ధతులను సృష్టించింది మరియు ఈ చట్టాలను తమ పనిలో ఎదుర్కోవడానికి అవకాశమున్న Elevate Textiles సిబ్బందుల కోసం అదనపు శిక్షణను అందిస్తుంది. అయినప్పటికీ, ఉద్యోగులు అందరూ కూడా ఈ చట్టాల కింద వచ్చే సమస్యల గురించి కనీస అవగాహనను కలిగి ఉండాలనేది Elevate Textiles వారి అవశ్యకత.

## విదేశీ అవినీతి చర్యల చట్టం

Elevate Textiles కార్యకలాపాలు నిర్వహిస్తున్న అనేక దేశాలలో అవినీతి నిరోధక చట్టాలు ఉన్నాయి, ఇవి పోటీలో అనుకూలమును పొందడం కొరకు లేదా ఇతరత్రా విధంగా అందుకునేవారు నిర్ణయం తీసుకోవడాన్ని అక్రమంగా ప్రభావితం చేయడానికి లంచాలు ఇవ్వడాన్ని లేదా ఇతర అక్రమ ప్రలోభాలు ఇవ్వడాన్ని నిషేధిస్తాయి. ఉదాహరణకి, యు.ఎస్. విదేశీ అవినీతి నిరోధక చర్యల చట్టం (Foreign Corrupt Practices Act, FCPA) (i) ఒక విదేశీ అధికారి యొక్క చర్యను లేదా నిర్ణయాన్ని ప్రభావితం చేయుటకు లేదా (ii) వ్యాపారమును లేదా ఏదైనా వ్యాపార అనుకూలాన్ని పొందడానికి లేదా నిలబెట్టుకోవడానికి ప్రత్యక్షంగా గాని మరొక వ్యక్తి ద్వారా పరోక్షంగా గాని, విదేశీ అధికారులకు, విదేశీ రాజకీయ పక్షాలు లేదా వాటి అధికారులకు ఏయొక్క యు.ఎస్. కంపెనీ లేదా దాని ప్రపంచవ్యాప్త ఉపసంస్థలు, అనుబంధ సంస్థలు, ఉద్యోగులు, లేదా ఏజెంట్లు చెల్లింపులు ఇవ్వడాన్ని నిరోధిస్తుంది. యుకె లంచగొండితనం చట్టం (UK Bribery Act, UKBA) లో కూడా అధికారిక (అనగా, ప్రభుత్వ అధికారులకు సంబంధించిన) మరియు వాణిజ్య లంచం రెండింటి పై ఇలాంటి నిషేధాలు ఉన్నాయి. అనేక సందర్భాలలో, యునైటెడ్ స్టేట్స్ లేదా యుకెలో విదేశీ అధికారులుగా పరిగణించబడని వ్యక్తులు, వారి పనిస్థలం ప్రభుత్వం ఆధీనములో ఉన్నా లేక పరోక్షంగా నిర్వహించినా, FCPA లేదా UKBA ఉద్దేశాలకు విదేశీ అధికారులుగా పరిగణించబడవచ్చు. అందువలన, ఒక చెల్లింపును లేదా నగదు-కానీ లాభం పొందే ఏ యొక్క వ్యక్తి యొక్క స్థితి గురించి లేదా, వర్తించే అవినీతి-నిరోధక చట్టమును ఉల్లంఘించే ప్రమాదవకాశం కలిగిన కార్యకలాపాలకు పాల్గొన్న విదేశాల్లోని ఏజెంట్ల మీద విశేష శ్రద్ధ తీసుకోవాలి.

FCPA మరియు UKBA లకు కొన్ని పరిమితమైన మినహాయింపులు మరియు చట్టపరమైన రక్షణలు వర్తిస్తాయి కానీ ఒక చెల్లింపు ఒక మినహాయింపు లేదా రక్షణ క్రిందకు వస్తుందా అనేది మామూలుగా ఒక చట్టపరమైన ప్రశ్నగా ఉంటుంది. ఉత్పత్తులు లేదా సేవల ప్రదర్శనకు లేదా ప్రచారానికి సంబంధించనది అయితే, లేదా ఒక ఒప్పందమును పూర్తి చేయడానికి అయితే కొన్ని సందర్భాలలో, ఒక విదేశీ అధికారికి ప్రయాణం లేదా బస ఖర్చులు వంటి "న్యాయమైన మరియు సమంజసమైన" ఖర్చులను చెల్లించవచ్చు. అయితే, ఒక ఖర్చు ఎంత వరకు తిరిగి చెల్లించవచ్చనే దానికి చట్టపరమైన మదింపు అవసరం అవుతుంది. Elevate Textiles సిబ్బంది మరియు అనుబంధ సంస్థలు ప్రతిపాదిత చెల్లింపు యొక్క చట్టపరమైన చెల్లుబాటును ఏ అవినీతి నిరోధక చట్టం కిందా మదింపు చేయడానికి ప్రయత్నించరాదు. దానికి బదులుగా, అవినీతి నిరోధక సందేహాలున్న ఏదైనా చెల్లింపు చేసే ముందు వారు Elevate Textiles కార్పొరేట్ లీగల్ విభాగం సలహా తీసుకోవాలి, దీనిలో ఒక విదేశీ అధికారికి చేసే లేదా వారి లాభానికి చేసే చెల్లింపు కూడా వర్తిసుంది. ఒక వ్యక్తి FCPA లేదా UKBA క్రింద "విదేశీ అధికారి" గా పరిగణించడతారా అనే ప్రశ్నకు కూడా Elevate Textiles కార్పొరేట్ లీగల్ విభాగము సలహా తీసుకోవాలి.

## మీ బాధ్యతలు

- FCPA, UKBA మరియు ఇతర అవినీతి నిరోధక చట్టాలను అర్థం చేసుకోవడానికి మరియు సముచితమైన చర్య తీసుకోవడానికి Elevate Textiles కార్పొరేట్ లీగల్ విభాగము సలహా తీసుకోవాలి.
- ఒక విదేశీ అధికారి ఏదైనా విలువైనది కోరితే, Elevate Textiles కార్పొరేట్ లీగల్ విభాగమును సంప్రదించండి.
- వేరే ఒక కంపెనీ ఒక పద్ధతిని పాటించారనే కారణంగా అది ఆమోదయోగ్యం అని అనుకోరాదు.
- మీ మేనేజర్ మరియు Elevate Textiles కార్పొరేట్ లీగల్ విభాగము ఆమోదం లేకుండా ఒక విదేశీ అధికారికి విలువైనది దేనిని ఇవ్వవద్దు లేదా ఇస్తానని హామి ఇవ్వవద్దు.

## విశ్వాసఘాతక మరియు న్యాయమైన పోటీ

యునైటెడ్ స్టేట్స్ మరియు Elevate Textiles కార్యకలాపాలు నిర్వహిస్తున్న అన్ని ఇతర ప్రాంతాలలోని వర్తించే అన్ని విశ్వాసఘాతక మరియు న్యాయమైన పోటీ చట్టాలను పూర్తిగా అనుసరించి Elevate Textiles యొక్క అన్ని కార్యకలాపాలు, చర్యలు మరియు వ్యాపార వ్యవహారాలు నిర్వహించబడతాయని నిర్ధారించకోవడమే Elevate Textiles యొక్క విధానంగా ఉంటుంది. పోటీదారులతో చట్టపరమైన ఒప్పందాలు కుదుర్చుకోవడం, లేదా సప్లయర్లు, డిస్ట్రిబ్యూటర్లు, లేదా కస్టమర్లతో చట్టవిరుద్ధంగా ఒప్పందాలు కుదుర్చుకోవడంతో సహా, అయితే వీటికే పరిమితం కాకుండా, పోటీదారులకు హాని కలిగించే ఎటువంటి చట్టవిరుద్ధ ప్రవర్తనలోను Elevate Textiles పాల్గొనదు. ఏ ఉత్పత్తులను అందుబాటులో ఉంచాలి, ఎక్కడ మరియు ఎలా అందుబాటులో ఉంచాలి, మరియు వాటికి ఎంత ఛార్జీ వసూలు చేయాలనే దాని గురించి స్వంత నిర్ణయాలు తీసుకోవడం అనేది Elevate Textiles యొక్క విధానముగా ఎల్లప్పుడూ ఉంటూ వస్తుంది మరియు అలాగే ఎల్లప్పుడూ ఉంటుంది కూడా.

ధరలు, ధర విధానాలు, రాయతీలు, అలవెన్సులు, లేదా విక్రయం యొక్క ఏ ఇతర షరతుకు సంబంధించి ఒక పోటీదారు యొక్క ప్రతినిధితో ఒప్పందాలు చేసుకోకూడదని (లేదా ఒక ఒప్పందం కుదుర్చుకోవడానికి ప్రయత్నాలు చేయకూడదని) Elevate Textiles యొక్క విధానం పేర్కొంటుంది. అదనంగా, కస్టమర్లను, మార్కెట్లను లేదా ప్రాంతాలను పంచుకోవడం, ఎవరైనా సప్లయర్ లేదా కస్టమర్ను బహిష్కరించడం, లేదా పోటీదారులకు హాని కలిగించే విధంగా చర్యలు తీసుకోవడం లేదా చర్యలు తీసుకోకుండా ఉండడం వంటివాటి విషయంలో పోటీదారులు తమలో తాము ఒప్పందం చేసుకోరాదు.

ఇతర ఏ చట్టం మాదిరిగానే, అనుసరించడములో వైఫల్యం Elevate Textiles కి, దాని అధికారులకు, మరియు సహచారులకు గణనీయమైన ప్రమాదాన్ని కలిగిస్తుంది. విశ్వాసఘాతక చట్టాల ఉల్లంఘనలకు జరిమానాలు తీవ్రంగా ఉండవచ్చు మరియు సంబంధిత వ్యక్తుల మీద మరియు మొత్తం Elevate Textiles మీద దీర్ఘకాలిక ప్రభావం చూపగలవు.  అందువలన, Elevate Textiles సిబ్బంది అందరూ ఈ విశ్వాసఘాతక విధానమును అనుసరించడం వారి కర్తవ్యంగా ఉంటుంది. Elevate Textiles వ్యాపారానికి వర్తించే అన్ని విశ్వాసఘాతక చట్టాలను అనుసరించి నిర్వహింపబడేలా నిర్ధారించుకోవడం ప్రతి కార్యాలయం మరియు సహచారుల యొక్క బాధ్యత.

సహజమైన మార్కెట్ బలాలకు స్వతంత్రంగా, మార్కెట్లో అగ్రగామి స్థానం ఉపయోగించి మార్కెట్పై గుత్తాధిపత్యం సాధించడం లేదా ధరలను నియంత్రించడాన్ని లేదా ఆ మార్కెట్ లో పోటీదారులు ప్రవేశించకుండా ఆపడాన్ని అనేక విశ్వాసఘాతక మరియు న్యాయమైన పోటీ చట్టాలు నిషేధిస్తాయి.

విశ్వాసఘాతక చట్టానికి అనుసరణ అనేది చట్టం యొక్క క్లిష్టమైన మరియు చాలా సాంకేతికమైన అంశం. విశ్వాసఘాతక చట్టం అనుసరణ గురించి మీకు ఏవైనా ప్రశ్నలు ఉంటే, దయచేసి మీ సూపర్వైజర్ లేదా Elevate Textiles కార్పొరేట్ లీగల్ విభాగమును సంప్రదించండి. ఈ విధానమును ఉల్లంఘించినట్లుగా గుర్తించబడ్డ Elevate Textiles సిబ్బంది ఉద్యోగంనుండి తొలగించడం సహా క్రమశిక్షణ చర్యకు గురవుతారు, మరియు సివిల్ మరియు క్రిమినల్ జరిమానాలకు లోనవుతారు.

## మీ బాధ్యతలు

- ధరలు లేదా ఉత్పత్తుల గురించి, అధికారికంగా లేదా అనధికారికంగా Elevate Textiles పోటీదారుల ఉద్యోగులు ఎవరితోనూ ఎప్పుడూ చర్చించవద్దు.
- Elevate Textiles పోటీదారుల గురించి ఎప్పుడూ అవాస్తవమైన లేదా ద్వేషపూరిత ప్రకటనలు చేయవద్దు.

## వాణిజ్య ఆంక్షలు

అప్పుడప్పుడు, ప్రభుత్వాలు పరదేశాల నుండి దిగుమతులు మరియు ఎగుమతులు మీద వాణిజ్య లేదా ప్రయాణ ఆంక్షలు విధిసాయి. ఒక పరదేశమునుండి నిషేధించబడిన గమ్యస్థానానికి మరియు అంతిమ వినియోగదారుడికి ఎగుమతి చేయబడే ఉత్పత్తులతో సహా Elevate Textiles యొక్క యు.ఎస్. కార్యకలాపాలు యు.ఎస్.ఎగుమతి చట్టాలకు లోబడి ఉంటాయి మరియు ఇవి ప్రధానంగా Elevate Textiles ఉత్పత్తుల గమ్యస్థానం మరియు అంతిమ వినియోగదారుడిని నియంత్రిస్తాయి. కొన్ని సందర్భాలలో, కొన్ని గమ్యస్థానాలకు ఏ ఉత్పత్తులను, వాటి మూలస్థానముతో నిమిత్తం లేకుండా, పంపకూడదు. నిర్దిష్ట దేశాలతో వాణిజ్యం చేయడాన్ని నియంత్రిస్తూ చేయబడిన చట్టాలన్నింటిని అనుసరించడమే Elevate Textiles యొక్క విధానం మరియు ఎగుమతులతో వ్యవహరిస్తున్న Elevate Textiles సిబ్బంది అందరూ అతని లేదా ఆమె వ్యాపార కార్యకలాపాలకు వర్తించే అన్ని నియమాలు మరియు పద్ధతులపై అవగాహన కలిగి ఉండడం చాలా ముఖ్యము.

## మీ బాధ్యతలు

- యు.ఎస్.-కాని దేశాలకు చేసే విక్రయాలకు ఎగుమతి నియంత్రణ చట్టాలు వర్తించవని భావించవద్దు.
- ఏదైనా వాణిజ్య చట్టాల అనుసరణ గురించి మీకు ఏవైనా ప్రశ్నలు లేదా సందేహాలు ఉంటే, Elevate Textiles కార్పొరేట్ లీగల్ విభాగమును సంప్రదించి సలహా తీసుకోండి.

## బహిష్కరణ-వ్యతిరేకత

యు.ఎస్. బహిష్కరణ-వ్యతిరేకత చట్టాలు యు.ఎస్. ప్రభుత్వంచే ఆమోదించబడని బహిష్కరణకు మద్దతుగా Elevate Textiles (వాటి ఆధీనములో ఉన్న విదేశీ ఉపసంస్థలు మరియు అనుబంధ సంస్థలతో సహా) మరొక వ్యక్తితో వ్యాపారం చేయడానికి నిరాకరించడాన్ని లేదా ఇతర చర్యలు చేపట్టడాన్ని నిషేధిస్తాయి. బహిష్కరణకు పాల్పడాలని కోరుతూ వచ్చే ఏదైనా అభ్యర్థనలను Elevate Textiles మరియు దాని ఆధీనములో ఉన్న విదేశీ ఉపసంస్థలు యు.ఎస్. ప్రభుత్వానికి నివేదించాలని యు.ఎస్. చట్టం కోరుకుంటుంది. ఏదైనా బహిష్కరణను బలపరచమని లేదా మద్దతు ఇచ్చేలా ఒక చర్య తీసుకోమని లేదా చర్య తీసుకోరాదని కోరుతూ ఎవరైనా Elevate Textiles సిబ్బందికి రాతపూరిత లేదా మౌఖిక అభ్యర్థన అందితే, దానిని తక్షణమే Elevate Textiles కార్పొరేట్ లీగల్ విభాగమును సంప్రదించి ఎలా స్పందించాలని సలహా తీసుకోవాలి.

## మీ బాధ్యతలు

- బహిష్కరణలో పాల్గొనవలసిందిగా చేయబడే అభ్యర్థనలను Elevate Textiles కార్పొరేట్ లీగల్ విభాగముకు నివేదించండి.

## భద్రత

మన తయారీ, నిల్వజేసే మరియు షిప్పింగ్ ప్రక్రియలకు సంబంధించిన, వ్యక్తిగత, పద్ధతి ప్రకారమైన మరియు భౌతిక భద్రతలో అత్యుత్తమ పద్ధతులను అనుసరించడానికి Elevate Textiles కట్టుబడి ఉన్నది.

జాబితా చేయబడని కార్గో (ఉదా. మాదకద్రవ్యాలు మరియు ఇతర నిషేధక వస్తువులు) ని కంపెనీ ఉత్పత్తులు, కొనుగోలు చేసినవి మరియు ఉత్పత్తి చేసినవి రెండింటిలో, ప్రవేశించనీయకుండా యునైటెడ్ స్టేట్స్కు వచ్చే షిప్మెంట్లకు కస్టమ్-ట్రేడ్ పార్టనర్షిప్ అగెనెస్ట్ టెర్రరిజం (Customs-Trade Partnership Against Terrorism, C-TPAT) సహా అనుసరణను అన్ని Elevate Textiles సదుపాయాలు భద్రతా పద్ధతులను పాటించాలి.

వర్తించే అన్ని కస్టమ్ చట్టాలను Elevate Textiles సదుపాయాలు అనుసరణ కలిగి ఉండాలి మరియు ప్రపంచవ్యాప్తంగా సముచితమైన కస్టమ్స్ అధికారులతో పని చేస్తున్నప్పుడు, వస్తువులను అక్రమంగా రవాణా చేయడానికి వ్యతిరేకంగా కార్యక్రమాలను నెలకొల్పి పాటించాలి.

## రాజకీయ కార్యకలాపం మరియు విరాళాలు

Elevate Textiles యొక్క అర్థిక మరియు ఇతర వనరులను రాజకీయ పదవికి ఏ అభ్యర్థికి మద్దతుగా ప్రచారానికి ప్రత్యక్షంగా గాని పరోక్షంగాగాని ఉపయోగించరాదు, అలాగే ఒక వ్యక్తికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఇచ్చిన రాజకీయ విరాళాలను తిరిగి చెల్లించడం, లేదా ప్రభుత్వ అధికారులకు లేదా ఉద్యోగులకు చెల్లింపులు, విరాళాలు, లేదా బహుమతులు ఇవ్వడం చేయరాదు. Elevate Textiles సిబ్బంది అందరూ వారి స్వంత సమయములో వారి స్వంత వనరులతో వ్యక్తిగతంగా రాజకీయ వ్యవహారాల్లో పాల్గొనమని Elevate Textiles ప్రోత్సహిస్తుంది.

## చట్టముతో అనుసరణ

Elevate Textiles కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రతి ప్రదేశము యొక్క పరిధిలోని వర్తించే అన్ని చట్టాల పూర్తి అనుసరణతో కార్యకలాపాలు, చర్యలు మరియు వ్యాపార వ్యవహారాలన్నింటినీ నిర్వహించబడడాన్ని నిర్ధారించడమే Elevate Textiles యొక్క విధానం.

చట్టాన్ని, అక్షరాలా మరియు స్ఫూర్తితో, గౌరవించడం Elevate Textiles యొక్క నైతిక విలువల ప్రమాణాల యొక్క పునాది. మన అందరికీ అన్ని వర్తించే చట్టాల వివరాలు తెలిసి ఉండవలసిన అవసరం లేదు అయినప్పటికీ, సూపర్వైజర్లు, మేనేజర్లు, Elevate Textiles కార్పొరేట్ లీగల్ విభాగం లేదా ఇతర అనుచిత సిబ్బంది నుండి ఎప్పుడు సలహా తీసుకోవాలి అని తీర్మానించడానికి కావలసినంత వరకు తెలుసుకుని ఉండడం ముఖ్యము.

## నాణ్యత మరియు పరీక్షించడం

కస్టమర్ అవసరాలకు సరిపోయే లేదా దానిని అధిగమించే ప్రపంచస్థాయి నాణ్యత కలిగిన ఉత్పత్తులను మరియు సేవలను అందించడానికి Elevate Textiles కట్టుబడి ఉన్నది. ప్రపంచస్థాయి నాణ్యత మన విజయానికి చాలా కీలకమైనది మరియు ప్రక్రియలలో నిరంతర అభివృద్ధి ద్వారా ఇది సాధ్యమవుతుంది మరియు కనీస మార్పుతో లక్ష్యాన్ని సకాలములో చేరడం అని నిర్వచించబడుతుంది. అన్ని శోధనా డాక్యుమెంటేషన్లు కచ్చితంగా వెంటనే పూర్తిచేయబడాలి.

# Elevate Textiles పనిస్థలములో సమగ్రత

*Elevate Textiles ఉద్యోగులుగా మనం ఎలా జీవిస్తాము మరియు పని చేస్తామనేదానికి సంబంధించిన నియమాలు*

## జనాలను న్యాయంగా నడపడం

## సమాన అవకాశమిచ్చే సంస్థ

Elevate Textiles ఒక సమాన అవకాశమిచ్చే సంస్థ (మరియు యు.ఎస్.లో అఫర్మేటివ్ యాక్షన్ సంస్థ). జాతి, వర్ణం, మతం, లింగం, దేశీయ మూలం, వయస్సు, వైకల్యం, వెటెరన్ స్థితి, లేదా వర్తించే చట్టముతో రక్షించబడే మరేదైనా వర్గీకరణతో చట్టవిరుద్ధ నిమిత్తం లేకుండా, అర్హతగల సహచారులకు, ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్న అర్హతగల అందరికీ సమాన ఉద్యోగ అవకాశం ఇవ్వడమే Elevate Textiles యొక్క విధానం. నియామకం, లాభాలు, బదిలీ, పారితోషికం, పదోన్నతి, సెలవు, ఉద్యోగము నుండి తొలగించడం, మరియు లే-ఆఫ్ వంటివాటితో సహా, అయితే వీటికే పరిమితం కాకుండా, ఈ విధానం ఉద్యోగానికి సంబంధించిన అన్ని షరతులు మరియు నిబంధనలకు వర్తిస్తుంది.

## విచక్షణ-లేమి / వేధింపు-లేమి

సమాన అవకాశమిచ్చే ఉద్యోగం మరియు ఏ రకమైన చట్టవిరుద్ధ వేధింపు లేదా విచక్షణకు సహింపు-లేమి అనే మా లక్ష్యాలను సాధించుటకు సహాయం చేయవలసిందిగా మేము Elevate Textiles సిబ్బంది అందరినీ కోరుతున్నాము మరియు అలా వారు చేయవలసిన అవసరం ఉన్నది. ఏదైనా ఉల్లంఘన జరిగితే, అది కనిపెట్టబడిన వెంటనే, పరిష్కరించబడుతుంది మరియు ఎవరైనా మేనేజర్ లేదా సూపర్వైజర్ సహా, Elevate Textiles సిబ్బంది అందరూ అట్టి ప్రవర్తనకు పాల్పడుతున్న వారిని ఉద్యోగమునుండి తొలగించడం సహా, సముచితమైన క్రమశిక్షణ చర్య తీసుకోబడుతుంది.

Elevate Textiles సిబ్బంది అందరికీ మర్యాదగాను గౌరవముతోనూ చూడబడే హక్కు గలదు. అందువలన, జాతి, వర్ణం, మతం, లింగం, దేశీయ మూలం, వయస్సు, వైకల్యం, వెటెరన్ స్థితి, లేదా వర్తించే చట్టముతో రక్షించబడే మరేదైనా వర్గీకరణ ఆధారంగా చట్టవిరుద్ధమైన వేధింపు, బెదిరింపు, మరియు బలవంతం చేయడం లేని ఒక పని వాతావరణమును అందించడానికి కంపెనీ కట్టుబడి ఉన్నది. Elevate Textiles సిబ్బంది అందరికి పరస్పర గౌరవం అనే మా సిద్ధాంతానికి ఇది విరుద్ధమైనది మరియు ఇది సహించబడదు.

అనుచితమైన వేధింపు మరియు ఇతర నిషేధిత ప్రవర్తనలో క్రిందవి, వీటికే పరిమితం కాకుండా, ఉండవచ్చు:

- ఒక వ్యక్తి యొక్క ఆకారం, శరీరం, లేదా వ్యక్తిగత జీవితం గురించిన అవాంఛిత వ్యాఖ్యలు
- అశ్లీలమైన లేదా అసబబైన రీతిలో శరీరాన్ని తాకడం
- అవాంఛిత, అశ్లీలమైన నిక్నేమ్స్ లేదా కామపు మాటలు
- జాతి, వర్ణం, మతం, లింగం, దేశీయ మూలం, వయస్సు, వైకల్యం, వెటెరన్ స్థితి, లేదా వర్తించే చట్టముతో రక్షించబడే మరేదైనా వర్గీకరణ గురించి అశ్లీలమైన, హాస్యాలు లేదా అవాంఛిత మాటలు, కించపరిచే వ్యాఖ్యలు, లేదా బెదిరింపులు

- లైంగిక కార్యకలాపాలు, జాతి, వర్ణం, మతం, లింగం, దేశీయ మూలం, వయస్సు, వైకల్యం, వెటెరన్ స్థితి, లేదా వర్తించే చట్టముతో రక్షించబడే మరేదైనా వర్గీకరణ ఒకరి ఉద్యోగం, పదోన్నతి, పనితీరు మదింపు లేదా పనిచేసే వాతావరణాలను ప్రభావితం చేస్తాయని సూచన ఇవ్వడం
- అశ్లీలమైన వస్తువులు లేదా చిత్రాలను ప్రదర్శించడం, పంచడం, లేదా అందరికీ తిప్పడం; లేదా
- ఇతర ప్రవర్తన, అది కొందరు Elevate Textiles ఉద్యోగులకు అభ్యంతకరమైనదిగా లేనప్పటికీ, ఇతరులచే అశ్లీలమైనదిగానో లేదా ప్రతికూలమైనదిగానో పరిగణించబడే పని వాతా వరణమును సృష్టించడం. లైంగిక వేధింపు, ముఖ్యంగా, అవాంఛిత లైంగిక ముందడుగులు, లైంగిక కోరికలను కోరడం, లేదా లైంగిక స్వభావం గల ఇతర మౌఖిక లేదా శారీరక తాకడాలు, క్రిందవాటిలో ఒకటి మరింత ఎక్కువగ జరగడం:
    - అట్టి ప్రవర్తనకు లొంగడం లేదా తిరస్కరించడం లేదా సహించుకోవడం ఒక వ్యక్తి యొక్క ఉద్యోగ నియామకానికి ఒక బహిరంగ లేదా పరోక్ష షరతుగా ఉండడం;
    - అట్టి ప్రవర్తనకు లొంగడం లేదా తిరస్కరించడం లేదా సహించుకోవడాన్ని పదోన్నతి, పదవి తగ్గింపు, ఉద్యోగమునుండి తొలగింపు లేదా జీతం వంటి ఒక ఉద్యోగ నిర్ణయానికి ఆధారంగా ఉపయోగించడం; లేదా
    - అట్టి షరతు ఒక సహచారి పనితీరుపై అనుచితంగా జోక్యం చేసుకోవడం లేదా ఒక ప్రతికూల, బెదిరింపుతో కూడిన లేదా అశ్లీల పని వాతావరణమును సృష్టించడం.

పైవి అన్ని అనుచితమైన ప్రవర్తనకు కేవలం ఉదాహరణ మాత్రమే. అవాంఛితమైన దూషణ, విచక్షణ, లేదా వేధింపు ఏ రూపములోనైనా సరే, Elevate Textiles దానిని చాలా తీవ్రంగా పరిగణిస్తుంది. దానికి Elevate Textiles లో అసలు స్థానమే లేదు.

## మాదకద్రవ్య-రహిత పనిస్థలం

ఉద్యోగులు అందరూ పనిస్థలములో చట్టవిరుద్ధమైన మాదకద్రవ్య కార్యకలాపములో పాల్పడకుండా ఉండేలా నిర్ధారించడానికి Elevate Textiles కట్టుబడి ఉన్నది. ఈ లక్ష్యాన్ని సాధించడానికి Elevate Textiles మాదక ద్రవ్య దుర్వినియోగ విధానమును నెలకొల్పింది.

ఈ విధానాన్ని ఉల్లంఘించే ఏ ఉద్యోగి మీద కూడా, ఉద్యోగము నుండి తొలగించడం సహా, Elevate Textiles సముచితమైన క్రమశిక్షణ చర్య తీసుకుంటుంది. స్థానిక చట్టాలు అనుమతిస్తే, చట్టవిరుద్ధమైన మాదకద్రవ్య ఉపయోగం వలన లేదా నియంత్రించబడిన పదార్థం యొక్క దుర్వినియోగం వలన ఎవరైనా Elevate Textiles ఉద్యోగిగా ఉండటానికి అనర్హుడు లాగా కనిపిస్తే, వారిని పరీక్షించే హక్కు Elevate Textiles కి కలదు.

ఈ విధానం యొక్క అన్ని తెలిసిన మరియు అనుమానాస్పద ఉల్లంఘనలను సముచిత మానవ వనరుల విభాగ సిబ్బందికి వెల్లడించవలసిన దృఢ కర్తవ్యం Elevate Textiles సిబ్బంది అందరికీ ఉన్నది.

## మానవ హక్కులు మరియు కార్మికుల పద్ధతులు

సప్లై చెయిన్ అంతటా బానిసత్వమును మరియు మానవ అక్రమ రవాణాను నివారించడానికి Elevate Textiles కట్టుబడి ఉన్నది, ఇది ప్రపంచవ్యాప్త ఉత్పత్తి మరియు పంపిణీ సదుపాయాలకు వర్తిస్తుంది. తమ సిబ్బంది, ఒప్పందదారులు, సప్లయర్లు. మరియు వ్యాపార భాగస్వాములు మానవ హక్కులు మరియు కార్మికుల పద్ధతులకు సంబంధించి వర్తించే అన్ని చట్టపరమైన ఆవశ్యకతలను అనుసరిస్తారని Elevate Textiles ఆకాంక్షిస్తుంది.

## బాల కార్మికులు మరియు వెట్టి చాకిరి

Elevate Textiles పనిస్థలములో చిన్న పిల్లలను చట్టవిరుద్ధంగా ఉద్యోగములో పెట్టుకోదు లేదా అలా పెట్టుకోవడాన్ని క్షమించదు, అలాగే వెట్టిచాకిరిని చేయించుకోదు లేదా అలా చేయించుకోవడాన్ని క్షమించదు. Elevate Textiles ఉద్యోగానికి కనీస వయోపరిమితి ఉన్నది, 16 సంవత్సరాలు, స్థానిక కనీస వయస్సు, లేదా తప్పనిసరి స్కూల్ వయస్సు, వీటిలో ఏది ఎక్కువైతే అది. ఐక్య రాజ్య సమితి యొక్క మానవ హక్కుల సార్వత్రిక ప్రకటనను మేము ఆదరిస్తున్నాము.

## బాధ్యతాయుతమైన నియామకాలకు నిబద్ధత

మన సప్లై చెయిన్‌లోని కార్మికులను న్యాయంగా పరిగణించడానికి మేము కట్టుబడి ఉన్నాము. ఈ కొనసాగుతున్న ప్రయత్నంలో భాగంగా, మేము ఉత్పత్తులను కొనుగోలు చేసే దేశాలలో వెట్టి చాకిరికి దారితీసే పరిస్థితులను తొలగించడానికి మా కాంట్రాక్టర్లు, సరఫరాదారులు మరియు వ్యాపార భాగస్వాములతో కలిసి పనిచేయడం కొనసాగిస్తాము.

మా ఉద్యోగులు మరియు మా సప్లై చెయిన్‌సు భాగస్వాములు పని పరిస్థితులను క్రింది విధంగా సృష్టించేలా చూడడానికి మేము కట్టుబడి ఉన్నాము:

- కార్మికులు ఎవరూ తమ ఉద్యోగం కొరకు డబ్బు చెల్లించరు;
- కార్మికులు తమ ప్రయాణ పత్రాలపై నియంత్రణను కలిగి ఉంటారు మరియు కదిలికకు పూర్తి స్వేచ్ఛను కలిగి ఉంటారు; మరియు
- కార్మికులు ఇంటి నుండి బయలుదేరే ముందు వారి ఉపాధి యొక్క ప్రాథమిక నిబంధనల గురించి వారందరికీ తెలియజేయబడాలి.

## పని వేళలు

Elevate Textiles అసోసియేట్ వర్తించే చట్టం ద్వారా అనుమతించబడిన రెగ్యులర్ మరియు ఓవర్ టైం గంటల కంటే ఎక్కువ పని చేయకూడదు. అసాధారణమైన పరిస్థితులలో మినహా ప్రతి ఏడు రోజుల వ్యవధిలో అన్ని సహచరులకు వరుసగా 24 గంటల విశ్రాంతి ఇవ్వాలి. అన్ని ఓవర్ టైం పనులు ఏకాభిప్రాయంతో జరగాలి. Elevate Textiles ఓవర్ టైం గంటలను జాగ్రత్తగా పర్యవేక్షిస్తుంది మరియు ప్రీమియం రేటులో అన్ని ఓవర్ టైం పనులకు పరిహారం అందిస్తుంది. అసాధారణమైన పరిస్థితులలో కాకుండా, వారంలో రెగ్యులర్ మరియు ఓవర్ టైం గంటల మొత్తం 60 గంటలకు మించరాదు.

## వేతనాలు

స్థానిక పరిశ్రమలో నెలకొన్న వేతనాలు పోటీగా ఉండడానికి Elevate Textiles కట్టుబడి ఉన్నది, అయితే, వేతనాలు ఎప్పటికీ ప్రతి కార్యకలాపానికి వర్తించే చట్టాల ప్రకారం స్థానిక కనీస వేతనాలకంటే తక్కువగా ఉండదు. అన్ని వేతనాలు పొందుతున్న మరియు గంటల-ఆధారిత మినహాయింపు-లేని సహచారులు కార్యకలాపాలకు వర్తించే చట్టాల ప్రకారం సముచితమైన ఓవర్టైం వేతనం పొందుతారు.

## పనిస్థలంలో బెదిరింపులు మరియు హింస

బెదిరింపులు, భయపెట్టే ప్రవర్తన, దౌర్జన్య చర్యలు, లేదా Elevate Textiles సిబ్బంది, కష్టమర్లు, వెండార్లు, లేదా విధిలో ఉన్న లేదా Elevate Textiles యొక్క అస్తిగా ఉన్న ఇతర వ్యక్తుల మీద హింసాత్మక చర్యలు నిషేధించబడ్డాయి. అదనంగా, విధుల్లో లేనప్పుడు సహచారుల మీద బెదిరింపులు, బయటపెట్టే ప్రవర్తన, దౌర్జన్య చర్యలు నిషేధించబడ్డాయి. ఈ విధానం యొక్క ఉల్లంఘనకు పాల్పడే వ్యక్తి ఉద్యోగమునుండి తొలగించడం వరకు మరియు దానితో సహా క్రమశిక్షణ చర్యను ఎదుర్కొనాల్సి ఉంటుంది.

## సామూహిక బేరసారాలు

కార్మికులు సామూహికంగా మాట్లాడడానికి మరియు బేరమాడడాన్ని Elevate Textiles గుర్తిస్తుంది మరియు గౌరవిస్తుంది. మా సహచరులు సామూహికంగా వారి మాట వినిపించాలనుకుంటే, లేదా వర్తించే చట్టాలకు అనుగుణంగా, సముచితమైన చట్టపరమైన వ్యవస్థలో కార్మిక సంఘాలతో మరియు ఇతర సంస్థల మంచి విశ్వాసముతో మేము పని చేయడానికి ప్రయత్నిస్తాం.

## మోసపూరిత ప్రవర్తన

ఉద్దేశపూర్వకంగా ఒక లావాదేవీలో మరొక వ్యక్తిని లేదా వ్యాపారాన్ని మోసం చేసే Elevate Textiles సిబ్బంది, Elevate Textiles వ్యాపారం చేస్తున్న అనేక ప్రాంతాలలో, అన్ని ప్రాంతాలలో కాకపోయినా, క్రిమినల్ మరియు సివిల్ చట్టాల ఉల్లంఘన చేసేవారు అవుతారు. అదనంగా, అట్టి మోసపూరిత లావాదేవీల గురించి టెలిఫోన్, ఫ్యాక్స్, ఇ మెయిల్ లేదా తపాలా మెయిల్ ద్వారా చర్చలు మోసానికి దారి తీస్తుంది. యునైటెడ్ స్టేట్స్ చట్టాలు చాలా ఎక్కువ పరిధి గలవి మరియు ఉల్లంఘన జరిగితే Elevate Textiles సిబ్బంది తీవ్ర జరిమానాలు మరియు జైలు శిక్షకు గురవ్వొచ్చు. అట్టి సమస్యను నివారించడానికి, Elevate Textiles సిబ్బంది అందరూ కష్టమర్లకు Elevate Textiles ఉత్పత్తుల గురించి వివరించడములో, ఏదైనా ప్రభుత్వ లేదా బ్యాంకులకు పంపే నివేదికలలో లేదా ఆ తరహా పత్రాలలో ఎటువంటి తప్పుడు సమచారము లేకుండా ఉండేవిధంగా గట్టి జాగ్రత్తలు తీసుకోవాలి. మోసపూరిత ప్రవర్తనను Elevate Textiles క్షమించదు మరియు Elevate Textiles సిబ్బంది అందరూ వర్తించే అన్ని చట్టాలకు అనుగుణంగా నడుచుకోవడం అనివార్యం.

## పర్యావరణ ఆరోగ్యం మరియు భద్రతా సిద్ధాంతాలు

## ఆరోగ్యం మరియు భద్రత

పని స్థల ఆరోగ్యం మరియు భద్రత గురించి అన్ని దేశ, రాష్ట్రీయ మరియు స్థానిక చట్టాలను పాటించడం Elevate Textiles యొక్క విధానం. అన్ని ఆరోగ్య మరియు భద్రతా నియమాలు మరియు నిబంధనలను అనుసరించడానికి మరియు విధులు నిర్వహించడంలో నిరంతరం భద్రతను పాటించడానికి Elevate Textiles సహచారులు బాధ్యత వహిస్తారు. రక్షిత పని స్థల పరిస్థితులు, అన్ని పరికరాలను, సాధనాలు, మరియు మెషిన్లను నడపడం, వాటిని మంచి పరిస్థితిలో ఉంచడానికి తగిన రక్షణ ఇవ్వడానికి మరియు సురక్షితంగా పనిచేయు విధానాలను అభ్యసించడం, అభివృద్ధి చేయడం, మరియు సహచారులకు శిక్షణ ఇవ్వడానికి Elevate Textiles కట్టుబడి ఉన్నది. అదనంగా, Elevate Textiles ప్రాంగణములో ఉన్నప్పుడు తుపాకీలు లేదా ఆయుధాలను కలిగి ఉండడాన్ని Elevate Textiles నిషేధిస్తుంది.

ఈ చట్టాలను ఉల్లంఘించే Elevate Textiles సిబ్బంది తమకు మాత్రమే కాకుండా ఇతరులకు కూడా హాని కలిగించవచ్చు. ఏదైనా భద్రత ప్రక్రియలు ఉల్లంఘించినట్లు లేదా అనుమానించబడితే, లేదా ఏదైనా భద్రత పరమైన సందేహాలు ఉంటే వాటిని వెంటనే మీ సూపర్వైజర్కు నివేదించాలి, అప్పుడే వాటిని సముచితంగా పరిష్కరించవచ్చు.

## పర్యావరణ సిద్ధాంతాలు

పర్యావరణమును రక్షించే విధంగా మన కార్యకలాపాలను నిర్వహించడం Elevate Textiles యొక్క విధానం. కనీసంగా, మేము కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రతి దేశములో వర్తించే అన్ని చట్టాలకు Elevate Textiles అనుసరిస్తుంది. స్థానిక పర్యావరణ చట్టాలు మరియు నిబంధనలు లేకపోతే లేదా తక్కువ కఠినంగా ఉంటే, Elevate Textiles యొక్క అంతర్జాతీయ పర్యావరణ, ఆరోగ్య మరియు భద్రత విధానాలు మరియు ప్రమాణాలు పాటించబడతాయి.

కంపెనీలు వారి సప్లయర్లు పాటించడానికి తరచూ ప్రపంచవ్యాప్త పర్యావరణ, ఆరోగ్య మరియు భద్రత ప్రమాణాలను నెలకొల్పుతాయి. Elevate Textiles యొక్క కష్టమర్లు అమలుపరిచే ప్రమాణాలకు సరిపోయే లేదా దానిని మించే విధంగా మన పర్యావరణ, ఆరోగ్య మరియు భద్రత విధానాలు మరియు ప్రమాణాలు రూపొందించబడినాయి.

సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణం అనేది ప్రతి పౌరుడి మరియు ప్రతి బాధ్యత గల సంస్థ యొక్క కర్తవ్యం అని Elevate Textiles నమ్ముతుంది మరియు ఈ తరానికి మరియు రాబోయే తరాలకు పర్యావరణమును రక్షించడంలో Elevate Textiles నాయకత్వ పాత్ర వహిస్తుందని దీనికి అర్థం. పర్యావరణానికి Elevate Textiles యొక్క బాధ్యత పరికరాలకు కార్యక్రమాలకు ఖర్చు పెట్టడం ద్వారా వెల్లడవుతుంది, తద్వారా ఉత్పత్తి ప్రక్రియల ఉప-ఉత్పత్తులు గాలి, భూమి లేదా నీటిపై ప్రతికూలంగా ప్రభావితం చూపకుండా ఉండేలా నిర్ధారించుకోవడమే.

పునరుత్పత్తి ప్యాకేజింగ్ ఉన్న ఉత్పత్తులను కొనడానికి మరియు వాటిని అంగీకరించడానికి మన కష్టమర్లను ప్రోత్సహిస్తున్నాం మరియు పునరుత్పత్తి చేయగల ఉత్పతులను రూపొందించి తయారు చేయడానికి మన సప్లయర్లను ప్రోత్సహిస్తున్నాము.

మన సహజ వనరులను కాపాడేందుకు మరియు రోజువారీ జీవితములో పర్యావరణమును మరింత మెరుగ్గా కాపాడేందుకు మన సమాజాలు, కుటుంబాలు మరియు సహచారులను Elevate Textiles ప్రోత్సహిస్తుంది.

## గ్లోబల్ సస్టైనబిలిటి కొరకు Elevate Textiles యొక్క కొనసాగించే నిబద్ధత

పర్యావరణం, ఆరోగ్యం మరియు భద్రత (Environmental, Health and Safety, EHS) మరియు సామాజిక బాధ్యత పట్ల Elevate Textiles యొక్క దీర్ఘ-కాలిక నిబద్ధత కంపెనీ యొక్క ప్రపంచవ్యాప్త కార్యకలాపాలు అన్నిటిలోనూ ముఖ్య ప్రాధాన్యత కలిగిన అంశము. కార్యకలాపాలల్లోను సప్లై చెయిన్ లోను పర్యావరణ సస్టైనబిలిటిని మెరుగుపరచడం "చేయవలసిన సరైన పని" మరియు కస్టమర్లు మరియు భాగస్వాముల ఆశయాలను నెరవేర్చడానికి చాలా ముఖ్యమైన అంశం.

సస్టైనబిలిటి అనగా "భావి తరాలు తమ అవసరాలను నెరవేర్చుకునేందుకు వారి సామర్థ్యాలను తగ్గించకుండా ప్రస్తుత అవసరాలను నెరవేర్చుకోవడం". ఆర్థిక, సామాజిక బాధ్యత మరియు పర్యావరణ ప్రభావాలను సమతుల్యం చేసి, జనాభా పెరుగుదల కొనసాగుతునే ఉంటుందని గుర్తించడానికి సస్టైనబిలిటి ప్రయత్నిస్తుంది.

## Elevate Textiles యొక్క నిరోధించబడ్డ పదార్థాల జాబితా (Restricted Substances List, RSL) విధానం

కస్టమర్లకు సురక్షితమైన మరియు నాణ్యతగల ఉత్పత్తులను అందించడానికి Elevate Textiles యొక్క కొనసాగుతున్న నిబద్ధత మూలంగా పారిశ్రామిక కుట్టు దారం, ఎంబ్రాయిడరీ దారం, మరియు సాంకేతిక టెక్స్టైల్స్ ఉత్పత్తుల తయారీలో ఉపయోగించే నార, రసాయనాలు మరియు లూబ్రికంట్ల పై ఖచ్చితమైన మార్గదర్శకాలను రూపొందించడం జరిగింది. "నిరోధిత పదార్థాలు" అనగా వివిధ దేశాలలో చట్టం ద్వారా లేదా బ్రాండుల ద్వారా నిషేధించబడిన లేదా ఇతరత్రా పరిమితంచబడిన రసాయినాలు మరియు ఇతర పదార్థాలు.

RSL విధానము పాటించడం వల్ల కస్టమర్ రిస్కులను తగ్గిస్తుంది మరియు వస్త్ర పరిశ్రమ రంగములో Elevate Textiles ఉత్పత్తులను ప్రపంచములోనే అగ్రగామిగా నిలబెడుతుంది. Elevate Textiles RSL జాబితాని www.elevatetextiles.com లో చూడవచ్చు.

## మీ బాధ్యతలు

- Elevate Textiles పర్యావరణ విధానల గురించి తెలుసుకోండి.
- పర్యావరణ పద్ధతులను ఎక్కడ Elevate Textiles మెరుగుపరచవచ్చని గుర్తించండి.
- సరికాని పర్యావరణ నివేదికను లేదా ఏదైనా పర్యావరణ సమస్యలను Elevate Textiles యజమాన్యం దృష్టికి తీసుకురండి.

# Elevate Textiles సమాచారం మరియు ఆస్థి యొక్క సమగ్రత

*కంపెనీ వనరులు మరియు ఆస్తులను పరిరక్షించడానికి నియమాలు*

## గోప్య సమాచారం

రోజువారి వ్యాపారములో విలువైన గోప్య సమాచారం మీద Elevate Textiles కి గణనీయమైన పెట్టుబడి ఉన్నది. అనుమతి లేకుండా గోప్య సమాచరమును వెల్లడించకుండా నివారించడానికి రూపొందించబడిన పద్ధతుల ద్వారా ఆ పెట్టుబడిని మేము రక్షిస్తాము. Elevate Textiles యొక్క ఆపరేషన్లు, కార్యకలాపాలు, మరియు వ్యాపార వ్యవహారాలు, మన కస్టమర్లు, మరియు మన సప్లయర్లు వీలైనంత అధికంగా గోప్యంగా ఉంచడమే Elevate Textiles యొక్క విధానము. ఉద్యోగం చేసేటప్పుడు, Elevate Textiles ఉద్యోగులు Elevate Textiles గురించి, దాని కస్టమర్లు మరియు సప్లయర్ల గురించి ఏదైనా గోప్య సమాచారమును తెలుసుకుంటే, అట్టి సమాచారమును అత్యంత గోప్యమైనదిగా పరిగణించాలి మరియు బయటవాళ్ళతో చర్చించకూడదు. అట్టి సమాచారం యొక్క అంతర్గత భద్రతకు సహచారులే బాధ్యత వహిస్తారు. గోప్య సమాచారం అనేది Elevate Textilesకి చెందిన సమాచారం మరియు బహిరంగంగా తెలియనది వీటిలో క్రిందవి ఉన్నాయి, అయితే, వీటికే పరిమితం కాదు:

- Elevate Textiles వ్యాపార ప్రణాళికలు
- ధరల సమాచారం
- అంచనాలు

- మార్కెట్ విశ్లేషణలు
- శిక్షణ మెటీరియల్స్
- సాంకేతిక మాన్యువల్స్
- విక్రయాల సమాచారం
- కస్టమర్ సమాచారం
- ఉద్యోగులు/జీతం సమాచారం
- ఉత్పాదన సమాచారం
- కొనుగోలు సమాచారం
- సేవ మరియు నాణ్యత పనితీరు
- ఉత్పత్తి వివరాలు మరియు ప్రక్రియలు
- ఉత్పత్తి ఖర్చు మరియు ఉత్పాదతక సమాచారం
- పరీక్ష విధానాలు
- వెండార్ ధృవీకరణ సమాచారం
- వ్యక్తిగత ఆరోగ్య సమాచారం

గోప్యంగా ఉంచాలి అని నిర్దిష్టంగా పేర్కొంటూ Elevate Textiles కి ఇవ్వబడే ఏదైనా సమాచారం కూడా అట్టి సమాచారములో ఉంటుంది. సాధారణంగా, సమాచారమును పొందుటకు అనుమతి ఉన్న వారికి తప్ప వేరే ఎవరికి నిర్దిష్ట అనుమతి లేకుండా గోప్య సమాచారమును వెల్లడించరాదు.

Elevate Textiles కి చెందిన గోప్య సమాచారానికి అదనంగా, కస్టమర్లు, సప్లయర్లు, మరియు Elevate Textiles యొక్క వ్యాపార భాగస్వాముల వ్యాపార సంబంధాల నిమిత్తంగా Elevate Textiles కి అందించే బహిరంగం-కాని గోప్య సమాచారమును Elevate Textiles సిబ్బంది రక్షించవలసి ఉంటుంది. అట్టి సమాచారములో కస్టమర్ల ఉత్పత్తి మరియు ఉత్పాదకత సమాచారం లేదా సప్లయర్ల ధరల సమాచారము కూడా ఉండవచ్చు. సాధారణంగా, అట్టి సమాచారము యొక్క గోప్యతను రక్షిస్తామని Elevate Textiles పార్టీలకు హామీ ఇస్తుంది మరియు వాటిని Elevate Textiles యొక్క CEO మరియు Elevate Textiles యొక్క కార్పొరేట్ వైస్-ప్రెసిడెంట్లు లేదా Elevate Textiles CEO కు పంపే నేరుగా పంపే నివేదికల్లో నిర్దేశ రాతపూరిత అనుమతి లేకుండా సహచారులు బయట పార్టీలకు వెల్లడించరాదు.

ఈ విధానమును ఎవరైనా సహచారులు ఉల్లంఘించినట్లు తెలిస్తే, ఉద్యోగము నుండి తొలగించడం సహా, వారు క్రమశిక్షణ చర్యకు లోనవుతారు మరియు ఇతరవాటితో సహా, వర్తించే సెక్యూరిటీస్ చట్టం యొక్క ఉల్లంఘనలకు సివిల్ లేదా క్రిమినల్ జరిమానాలు కూడా ఉండవచ్చు.

## ఆర్థిక నివేదికలు మరియు రికార్డ్ కీపింగ్

ప్రజలకు విడుదల చేసే నివేదికలు మరియు పత్రాలలో మరియు నియంత్రణ సంస్థలకు పంపే ఫైల్స్ లో పూర్తిస్థాయి, నిజాయితీయైన, కచ్చితమైన, సకాలములో మరియు అర్థమయ్యే విధంగా వెల్లడించడం Elevate Textiles యొక్క విధానం. అన్ని పుస్తకాలలో మరియు రికార్డులలోను లావాదేవీలన్నింటిని కచ్చితంగా నమోదు చేసేటట్లు చూడటం అనేది Elevate Textiles విధానముగా ఉంది మరియు అలాగే కొనసాగుతుంది. పైగా, అన్ని పుస్తకాలు మరియు రికార్డులు మరియు బ్యాంక్ ఖాతాలు లేదా ఇతర ఆస్తుల రిపాసిటరీస్ అన్ని కూడా మామూలు అకౌంటింగ్ మరియు ఆడిటింగ్ కంట్రోల్కు లోబడి ఉండడం అనేదే Elevate Textiles యొక్క విధానం మరియు దాని పుస్తకాలు మరియు రికార్డులలో ఏదైనా సమాచారాన్ని తప్పుగా నమోదు చేయడం లేదా రహస్య బ్యాంక్ ఖాతాలు లేదా రిపాసిటరీలను పెట్టుకోవడం కచ్చితంగా నిషేధించబడినది. బాధ్యతగల వ్యాపార నిర్ణయాలు తీసుకోవడం కొరకు సమాచారమును నిజాయితీగాను కచ్చితంగా నమోదు చేసి నివేదించాలని Elevate Textiles కోరుకుంటుంది. రికార్డులను Elevate Textiles రికార్డ్ రెటెన్షన్ విధానాల క్రింద మాత్రమే అట్టిపెట్టుకోవాలి లేదా నాశనం చేయాలి.

## కంపెనీ వనరులు మరియు మేథోపరమైన సంపద

Elevate Textiles యొక్క మేథోపరమైన సంపద చాలా విలువగల సంపద. కంపెనీ పేరు మరియు చిహ్నం Elevate Textiles కి ప్రాతినిత్యం వహిస్తుంది మరియు దాని అనుచిత ఉపయోగం వలన కంపెనీకి ప్రతికూల ప్రచారం లేదా ఆర్థిక నష్టాలు కలగవచ్చు. అదనంగా, కంపెనీ పేరు కలిగియున్న ఏ ఉత్పత్తి అయినా తగిన ప్రమాణాలను కలిగి ఉన్నట్లుగా తప్పక నిర్ధారించుకోవాలి. కాపీరైట్ చేయబడిన వస్తువుల ప్రతులను పంపిణీ చేయడానికి మరియు పేటెంట్ చేయబడిన ఆవిష్కరణలను ఉపయోగించడానికి లేదా విక్రయించడానికి కూడా Elevate Textiles కి ప్రత్యేక హక్కు కలిగి ఉన్నది. Elevate Textiles అనుభవిస్తున్న పోటీ సౌలభ్యాన్ని కొనసాగించడం కొరకు ఈ హక్కులను వినియోగించుకోవడం చాలా ముఖ్యము.  అదనంగా, కంపెనీ వనరులను ఉపయోగించి విధిలో భాగంగా Elevate Textiles సిబ్బంది సృష్టించే అన్ని ఆవిష్కరణలు, నవకల్పనలు, ఉపాయాలు, మరియు వాణిజ్య రహస్యాలు Elevate Textiles కి స్వంతం అవుతుంది.

కంపెనీ వ్యాపారమును నిర్వహించుటకై Elevate Textiles వివిధ ఎలక్ట్రానిక్ వ్యవస్థలను ఉపయోగిస్తుంది, వీటిలో ఇవి ఉన్నాయి, అయితే వీటికే పరిమితం కాదు: టెలిఫోన్, సెల్ ఫోన్లు, పేజర్లు, వాయిస్‌మెయిల్ సదుపాయాలు, Elevate Textiles సరఫరా చేసిన పర్సనల్ కంప్యూటర్లు, పిడిఏ లు (పర్సనల్ డిజిటల్ అసిస్టెంట్), లాప్‌టాప్‌లు, ఫ్యాక్స్ మెషిన్లు, మోడెంలు, మరియు సర్వర్లు మరియు Elevate Textiles సరఫరా చేసిన ఇ-మెయిల్ మరియు ఇంటర్నెట్ యాక్సెస్. ఈ వ్యవస్థల ఉపయోగం ప్రపంచవ్యాప్త ప్రవర్తనా నియమావళి మరియు ఏదైనా సంబంధిత Elevate Textiles విధానాలకు అనుగుణంగా ఉండాలి, అయితే అటువంటి విధానాలలో ఏదైనా విరుద్ధమైన నిబంధనలు ఉంటే ఈ ప్రపంచవ్యాప్త ప్రవర్తనా నియమావళినే చెల్లుతుంది. పైగా, Elevate Textiles సిబ్బంది ఈ సాధనాలను అవమానకరమైన, అశ్లీలమైన, విధ్వంసక, లేదా అనైతిక పద్ధతిలో లేదా Elevate Textiles విధానము లేదా వర్తించే చట్టానికి ఉల్లంఘిస్తూ ఉపయోగించరాదు.

## ప్రభుత్వంతో సంప్రదింపుల

ప్రభుత్వ సంస్థలు వారి విధులను సక్రమంగా నిర్వహించుటకు వారితో సహకరించడం Elevate Textiles యొక్క విధానం, అయితే ప్రభుత్వ దర్యాప్తులకు ఇచ్చే స్పందనలు Elevate Textiles తో సమన్వయపరచడం చాలా ముఖ్యము. ఫెడరల్, రాష్ట్ర, స్థానిక లేదా మునిసిపల్ ప్రభుత్వ అధికారుల నుండి సమాచారం కొరకు వచ్చే అభ్యర్థనలు (మామూలు అభ్యర్థనలు కాకుండా) లేదా విచారణలను దానిని స్వీకరించే వ్యక్తి నోట్ చేసుకుని వెనువెంటనే సముచిత వ్యాఖ్యలతో Elevate Textiles కార్పొరేట్ లీగల్ విభాగానికి పంపాలి. మామూలు-కాని అభ్యర్థనలను అంగీకరించడం మరియు సకాల అనుసరణ కొరకు సముచిత చర్య తీసుకోవడం కొరకు స్పందించడం Elevate Textiles కార్పొరేట్ లీగల్ విభాగం యొక్క బాధ్యత.

## ప్రజలతో సంప్రదింపులు

వార్తామాధ్యమాలతో, విశ్లేషకులతో లేదా ప్రజలతో Elevate Textiles తరఫున మాట్లాడానికి Elevate Textiles CEO చేత నియమించబడిన వ్యక్తుకు మాత్రమే అధికారం ఉంటుంది. వార్తామాధ్యమాలకు మరియు ప్రజలకు స్పష్టమైన మరియు కచ్చితమైన సమాచారమును అందించడానికి Elevate Textiles అన్ని ప్రయత్నాలు చేస్తుంది మరియు సామాన్య ప్రజలకు Elevate Textiles తో ఉన్న సంబంధాలలో సమగ్రతను నిలబెట్టుకొనేలాలా చూస్తుంది. వార్తామాధ్యమాలు, విశ్లేషకులు లేదా ప్రశ్నలు అడిగే ఇతర వ్యక్తులను Elevate Textiles సిబ్బంది అందరూ ప్రధాన మానవ వనరుల అధికారికి పంపాలి.

# శాశ్వత నిబద్ధత

*నాణ్యత, సేవ, విలువ మరియు సమగ్రత. ఒక తేడా ఉన్నది.*

Elevate Textiles లో ఉన్న ప్రతి ఒక్కరూ నైతికమైన పద్ధతిలో వ్యవహరించడానికి, వారి విధులు నిర్వహించడానికి మరియు తన చర్యలకు బాధ్యత తీసుకోవాల్సి ఉంటుంది. మన విలువలు మరియు విధానాల పరిధి ప్రపంచవ్యాప్తంగా ఉంటుంది మరియు మనమందరం ఈ విలువలను మరియు విధానాలను పూర్తిగా అర్థం చేసుకోవడానికి మరియు అమలుపరచడానికి తగిన సమయం తీసుకోవడం చాలా ముఖ్యం. దీనికి సంబంధించి మనలో ప్రతి ఒకరికి ఎంత సవాలుగా ఉంటుందని Elevate Textiles యాజమాన్యం అర్థం చేసుకుంటుంది అయితే మన కంపెనీ యొక్క విజయం మార్కెట్ ప్లేస్లో, ఒకరితో ఒకరికున్న సంబంధాలలో మరియు సమాజముతో మన సంబంధాలలో మన సమగ్రత మీద ఆధారపడి ఉంటుంది.

ఈ ప్రపంచవ్యాప్త ప్రవర్తనా నియమావళి మరియు ఇతర విధానాలు మరియు పద్ధతులతో అనుసరణను పర్యవేక్షించడాన్ని Elevate Textiles క్షుణ్ణంగా కొనసాగిస్తుంది. దీనిలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న Elevate Textiles సిబ్బందికి అనుసరణ శిక్షణ కూడా ఉంటుంది. పైగా, నియంత్రణా లేదా యునైటెడ్ స్టేట్స్ సెక్యూరిటీస్ చట్టం అనుసరణ ప్రభావం కలిగిన Elevate Textiles విధానాలు మరియు పద్ధతుల అమలు మరియు అనుసరణ మీద Elevate Textiles తనిఖీలను నిర్వహించవచ్చు.

# సహచారి ధృవీకరణ

దయచేసి మీ స్థానిక మానవ వనరుల మేనేజర్ లేదా మీ కేంద్రము యొక్క జనరల్ మేనేజర్కు తిరిగి ఇచ్చేయండి (మీ సహచారి ఎంప్లాయ్మెంట్ ఫైల్ లో అట్టిపెట్టాలి).

Elevate Textiles యొక్క ప్రపంచవ్యాప్త ప్రవరనా నియమావళి యొక్క ఒక్క ప్రతిని నేను పొందాను. దానిలో నా ఉద్యోగానికి వర్తించే వివరించబడిన ప్రవర్తనా ప్రమాణాలను నేను అర్థం చేసుకున్నాను మరియు వాటిని అనుసరించడానికి అంగీకరిస్తున్నాను.

సంతకం ______________________________

పేరు ముద్రించండి ______________________________

తేదీ ______________________________

శాఖ ______________________________

స్థానం ______________________________

ప్రపంచవ్యాప్త ప్రవర్తనా నియమావళికి సంబంధించి ఏవైనా ప్రశ్నలు లేదా ఆందోళనలు ఉంటే అవి Elevate Textiles కార్పొరేట్ లీగల్ విభాగం (compliance@elevatetextiles.com ) లేదా జనరల్ కౌన్సెల్ మరియు ప్రధాన అనుసరణ అధికారి ( Kristen.hughes@elevatetextiles.com; +1-704-951-2655) కు పంపాలి.

ఈ పేజి ఉద్దేశపూర్వకంగా ఖాళీగా వదిలిపేయబడినది.

ET0919